


## గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించండి


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 30 జూలై 2025 | ■ 12 పేజీలు


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

రెండు నెలల క్రితం వరకు ఆయన లక్షెట్టిపేట వ్యాపార రంగంలో సాహుకారిగా చేలామణి అయ్యాడు. తన వ్యవహార శైలితో ప్రజలను నమ్మించాడు. రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారం.. లక్షెట్టిపేటలోనే స్వంత ఇల్లు నిర్మించుకొన్నాడు.. అదిరిపోయే ఇల్లు, ఇంటి చుట్టూ సిసి కెమెరాలు, ఇంటి పైన స్విమ్మింగ్ పూల్.. ప్రజల సొమ్ముతో రాజభోగాలు అనుభవించాడు.

రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించేందుకు మనుసోప్పని మహా మోసగాడు అక్కెనపల్లి శ్రీధర్ తన నిజస్వరూపాన్ని బయట పెట్టాడు. తమ డబ్బులు ఇవ్వమని రైతులు ఆయన ఇంటికి వెళ్తే దబాయింపులకు పాల్పడ్డాడు. పారిపోదామనే ప్లాన్ వేశాడు. తన ఆస్తులను బంధువుల పేర మార్చాడు. దివాలా తీశానని నాటకం ఆడాడు. ఉన్న ఊరు, వ్యాపారం విడిచి ఫరార య్యాడు. బాధితులు తనను వెంటాడుతారని గ్రహించిన మోసగాడు తాను దివాలా తీశానని తన వద్ద ఎలాంటి స్థిరాస్థులు లేవని కోర్టులో ఇన్సాల్వెన్సీ పిటిషన్ దాఖలు చేసి చేతులెత్తేశాడు. నమ్మిన వారిని నిలువెల్లా ముంచేసాడు.

వివరాలు 7

- రెండు నెలల క్రితం వరకు రాజభోగాలు
- అదిరిపోయే ఇల్లు.. చుట్టూ సీసీ కెమెరాలు.. స్విమ్మింగ్ పూల్
- డబ్బులు మోసపోయిన వారు అడిగేందుకు వస్తే దబాయింపు..
- అంతలోనే ఆస్తులు బంధువుల పేర మార్చి దివాలా నాటకం
- తన వద్ద ఎలాంటి స్థిరాస్టులు లేవని కోర్టులో ఇన్సాల్వెన్సీ పిటిషన్
- తమ డబ్బులు ఇప్పించమని అధికారులకు వేడుకోలు
- లబోదిబోమంటున్న బాధితులు ■ లక్షెట్టిపేటలో మోసగాళ్ళ మాయజాలం

# శ్రీధర్.. భలే మోసగాడు



## సరిహద్దులో హై అలెర్ట్

- మావో వారోత్సవాల నేపథ్యంలో
- జాతీయ రహదారిపై తనిఖీలు
- తెలంగాణ-మహారాష్ట్ర

సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం -12






## ఘనంగా నాగుల పంచమి

ఉమ్మడి జిల్లాలో మంగళవారం నాగపంచమి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల ప్రాంగణాల వద్ద, గ్రామశివారులో ఉన్న పుట్టల్లో భక్తులు పాలుపోసి పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఆడపిల్లలు తమ అన్నదమ్ములకు ఆవుపాలతో కండ్లు కడిగి ఆశీర్వాదాలు తీసుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఆవుపాలను ఉచితంగా పంపిణీ చేశారు.

## ప్రపంచ రికార్డు నెలకొల్పిన సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్

20 వేల మొక్కలు నాటిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ప్రపంచ రికార్డును నెలకొల్పారు. మంగళవారం కొత్తగూడెం జీకే ఓసీ డంప్‌పై 230 మొక్కలు నాటి ఈ రికార్డు సొంతం చేసుకున్నారు.






## నకిలీ బాబాలను నమ్మవద్దు

- ఆదిలాబాద్‌లో నకిలీ ఆయుర్వేదిక్ వైద్యం
- అంతరాష్ట్ర ముఠా అరెస్ట్
- పరారీలో ఏ1 ప్రధాన నిందితుడు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# కేంద్రీయ విద్యాలయాల ద్వారా
# జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన విద్య

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- ప్రతీ విద్యార్థి మొక్కలు నాటి.. సంరక్షించాలి
- ఫర్టిలైజర్ దుకాణాల్లో స్టాక్ వివరాల బోర్డు ఉండాలి
- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలన









**మంచిర్యాల, జూలై 29 (ప్రభాత సమాచారం)**

కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలల ద్వారా జ్ఞానం, క్రమశిక్షణతో కూడిన విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో నూతనంగా నిర్మించిన కేంద్రీయ విద్యాలయం నూతన భవనాన్ని షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, 13వ పటాలము కమాండెంట్, సమన్వయకర్త శ్రీధర్, తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండేలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య జరుగుతుందని తెలిపారు. ఏ పాఠశాలలో అయినా ఒక ప్రాంతం నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే చదువుకుంటారని, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ పాఠశాలలలో వివిధ ప్రాంతాలు, వివిధ భాషలు, వివిధ సంస్కృతల నుండి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికగా విద్య అభ్యసించడం జరుగుతుందని తెలిపారు. మాతృభాషతోపాటు ఆంగ్లం, హిందీ భాషలు విద్యార్థులకు అందించబడతాయని, కేంద్రీయ విద్యాలయాలలో విద్య అభ్యసించిన వారు ఉన్నత విద్య అనంతరం జాబ్ మార్కెట్‌లో రాణించేందుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకుంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తాము నేర్చుకున్న క్రమశిక్షణతో పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతారని తెలిపారు. ఏకాగ్రతతో కష్టపడే వారు విజయం సాధిస్తారని, తమ జీవితంలో ఎదుర్కొనే హెచ్చుతగ్గులను అధిగమించి ఉన్నత స్థానాలకు ఎదుగుతారని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, కళలు ఇతర ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని, సమాజాన్ని తెలుసుకోవాలని తెలిపారు. సోషల్ స్కిల్స్ తప్పనిసరిగా తెలుసుకోవాలని, తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, పిల్లలతో ప్రవర్తించే విధానంలో తమ సంస్కారం కనిపిస్తుందని తెలిపారు. సత్ప్రవర్తన, సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, పోటీ తత్వానికి పాఠశాల పునాది వంటిదని తెలిపారు. జిల్లాలోని కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో విద్య అభ్యసించి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు.

**మొక్కలు నాటిన కలెక్టర్..**

అనంతరం విద్యాలయం ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, మందులను అందుబాటులో ఉంచుకోవాలని, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

**ఫర్టిలైజర్ దుకాణం తనిఖీ...**

మండల కేంద్రంలోని నర్మద ఫర్టిలైజర్ దుకాణాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల వ్యవసాయ అధికారిలతో కలిసి సందర్శించి స్టాకు నిల్వలు, రిజిస్టర్లు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా ఎరువులు, విత్తనాలు, యూరియా సమృద్ధిగా ఉన్నాయని, రైతులకు విక్రయించే వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు తప్పనిసరిగా రసీదు జారీ చేయాలని, దుకాణం ఎదుట ధరల పట్టిక, స్టాకు నిల్వల వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని, నకిలీ, నిషేధిత అంశాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పద్దనపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మెలకువలు అందించాలని తెలిపారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి...**

ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, భవిత కేంద్రం, సబ్బెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, హాజరు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని ఇవ్వాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వ్యక్తిగత పరిశుభ్రత, ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రపరచుకోవడం వంటి అంశాలను విద్యార్థులకు వివరించాలని, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు విద్యా బోధన అంశంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

**అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి...**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాణ అధికారి గణపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్‌లతో కలిసి మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలం అయినందున పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడంతో పాటు ఆయిల్ బాల్స్, బయోటెక్ స్ప్రే పిచికారి చేయాలని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటి సంరక్షించాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా అమలు చేస్తున్న కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహిస్తూ అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు.

**ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనుల పరిశీలన..**

మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపడుతుందని, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థిక చేయూతనందించి అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.










---

# నూతన రేషన్ కార్డులతో మేలు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**లక్ష్మణచందా, జూలై 29 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నూతన రేషన్ కార్డులతో పేద ప్రజలకు ఎంతో మేలు కలుగుతుంది జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం లక్ష్మణచందా మండల కేంద్రంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల వల్ల పేదలు గౌరవప్రదంగా బతికేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. అన్ని పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికమని, ఈ నూతన రేషన్ కార్డులతో ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ తదితర పథకాలకు అర్హత లభిస్తుందన్నారు. రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని చెప్పారు. లక్ష్మణచందా మండలానికి సంబంధించి 613 నూతన రేషన్



కార్డులు మంజూరు కాగా, 1517 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు అదనంగా చేర్పులు జరిగినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డులు పొందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న వెంట వెంటనే అధికారులు దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారికి రేషన్ కార్డులను ఇవ్వాలన్నారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్ పాల్గొన్నారు.

---

# గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు

**ఆసిఫాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

సాంఘిక సంక్షేమ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణి ఆదేశాల మేరకు సాంఘీక సంక్షేమ బాలుర, బాలికల గురుకుల కళాశాలల్లో మిగిలిపోయిన సీట్లకు రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 31 న స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించనున్న సందర్భంగా జిల్లాలోని సాంఘీక బాలుర, బాలికల కళాశాలైన ఆసిఫాబాద్ బాలురు ఎంపీసి, బైపిసి గ్రూపులు, కాగజ్‌నజర్ బాలికలు: ఎంపీసి, బైపిసి గ్రూపులు, రెబ్బేన బాలికలు: ఎంపీసి, బైపిసి గ్రూపులు, సిర్పూర్ బాలురు: ఎంఈసి, సిఈసి గ్రూపులు, సిర్పూర్ బాలికలు: ఎమ్ఈసి, సిఈసి గ్రూపుల్లో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్, కౌన్సిలింగ్ జరుగుతుందని సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి జూలూరి యాదగిరి ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు తమ మార్చి 2025 పదవతరగతి ఒరిజినల్ టీసీ, బోనాఫైడ్, కుల ఆదాయ సర్టిఫికెట్లతో ఆయా కళా



శాలలకు ఉదయం.9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మధ్యాహ్నం 2గంటలకు కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్ల కేటాయింపు రిజర్వేషన్, మెరిట్ ఆధారంగా కేటాయింపు ఉంటుందని సాంఘీక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి స్పష్టం చేశారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల ప్రిన్సిపల్ ఫోన్ నెంబర్‌లు ఆసిఫాబాద్ బాలురు: 9704550162, సిర్పూర్ బాలురు: 8008003626, సిర్పూర్ బాలికలు: 7675010586, కాగజ్ నగర్ బాలికలు: 7995010573, రెబ్బేన బాలికలు: 7995010577 నెంబర్ లను సంప్రదించాలని తెలిపారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు

■ ఆహార భద్రత కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్



జైనథ్, జూలై 29 (ప్రభాత సమాచారం)

ఆహార భద్రత కార్డుల పంపిణీ లో భాగంగా మంగళవారం జైనథ్ మండలంలోని శ్రీలక్ష్మీనారాయణ కల్యాణ మండపం లో ఏర్పాటు చేసిన జైనథ్, బోరజ్, సాత్నాల, బేల మండలాల లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడిషన్స్ , కొత్త రేషన్ కార్డులు జైనథ్ 147, బోరజ్ 50, సాత్నాల 37, బేల 20 మొత్తం 254 కార్డులు కొంతమంది లబ్దిదారులకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేస్తుందని అన్నారు. సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని, ప్రభుత్వాలు అందించే పథకాలు లబ్ది దారులకు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, ఆర్డీఓ స్రవంతి, సివిల్ సప్లయ్ అధికారి వాజిద్, మండలాల ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.






## పశు వైద్యశాల సిబ్బంది అందుబాటులో ఉండాలి

జైనథ్, జూలై 29 (ప్రభాత సమాచారం)

మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా జైనథ్ మండలంలోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ పనితీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని రైతులుపశు పాలకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశుసంపద వివరాలు, మందుల కొరత ఉందని తెలుసుకొని మందుల కొరత లేకుండ వారం రోజుల్లో అందుబాటులో ఉంచుతామని రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా పశువైద్యశాల అధికారుల పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో స్రవంతి, అసిస్టెంట్ కంపౌండర్ ముజిద్ ఖాన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ చెన్నై స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంకు జిల్లా విద్యార్థులు




ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)

ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్‌కి ఆదిలాబాద్ ఎస్ఆర్ పాటశాల విద్యార్థుల ఎంపికయ్యారు. ఐఐటీ మద్రాస్ స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ద్వారా దేశవ్యాప్తంగా 10వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థుల కోసం ఆన్లైన్ కోర్సులు అందించబడ్డాయని ఎస్ఆర్ జోనల్ ఇంఛార్జి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 3,750కి పైగా పాఠశాలలు, 70 వేలకు పైగా విద్యార్థులు ఈ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారని పేర్కొన్నారు. జిల్లా నుండి ఒకే ఒక్క పాఠశాలగా ఎస్ఆర్ పాఠశాల ఎంపిక కావడం తమకు గర్వకారణంగా ఉందన్నారు. పాఠశాల నుండి 10వ తరగతికి చెందిన పీ.వంశీ, ఎస్. లక్ష్మీ నరసింహ, డి. సాయి చరణ్, జె. సంతోష్ రాజు, షేక్ రేహాన్, ఏ. బాలాజీ, టి. అజయ్, బీ. నవనీత్ 8 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవిదాస్, వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్, టీచర్ సతీష్ రెడ్డి ఉన్నారు.

## పులుల రక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యం




ఆసిఫాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)

పులుల రక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యం అవుతుందని ఆసిఫాబాద్ అటవీ డివిజన్ అధికారి దేవిదాస్ అన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ పులుల దినోత్సవం లో భాగంగా ఆసిఫాబాద్‌లో చేపట్టిన బైక్ ర్యాలీని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులుల సంరక్షణ తో పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. పోడుసాగు వల్ల అటవీ విస్తీర్ణం తగ్గడంతో పులుల సంరక్షణ కష్టంగా మారిందన్నారు. దీనికి అడవులను నరకకుండా ఉండడమే పరిష్కారం అన్నారు. జిల్లాలోని గిరిజనులకు పలుచోట్ల వెదురుతో వస్తువులు ఏవిధంగా తయారు చేయాలనే అంశాన్ని నేర్పిస్తున్నామన్నారు. ఆదివాసీలకు అటవీశాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా కార్యాలయం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ హెడ్ క్వార్టర్స్ మీదుగా ఎమ్మెల్యే ఇంటి ముందు నుండి సబ్ జైలు మీదుగా కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్, డిప్యూటీ రేంజ్ అధికారులు యోగేష్, ఝాన్సీరాణి, విజయ్ ప్రకాష్, సెక్షన్ అధికారులు మహేందర్, విజయ్, సతీష్, బీట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## అడవులను కాపాడుకుంటేనే మానవ మనగడ సాధ్యం

జన్నారం, జూలై 29 (ప్రభాత సమాచారం)

అడవులను కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, అడవులలో పులులు ఉంటేనే అడవి రక్షింపబడుతుందని, ఇందన్ పల్లి ఎఫ్ఆర్ఓ శ్రీధర చారి అన్నారు. మంగళవారం మండలంలోని కలమడుగు జడ్పీఎస్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి పోషకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి విద్యార్థులు క్రమం తప్పకుండా రోజు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించాలన్నారు. టెన్ బై టెన్ జిపిఎ సాధించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు రోజు క్రమం తప్పకుండా విద్యార్థులను పాఠశాలకు పంపాలని పోషకులకు సూచించారు. అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాదు వాటికి నీరు పోసి వృక్షాలుగా తయారు చేసినప్పుడే మంచి ఫలితం ఉంటుందన్నారు. సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు రాజమౌళి మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందజేసి ఆరోగ్యంగా ఉండేలా శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు అటవీ అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వనమహోత్సవం

జన్నారం, జూలై 29 (ప్రభాత సమాచారం)

మండలంలోని ఇంధన్‌పల్లి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వనమహెూత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజేందర్, ఎఫ్ఆర్వో శ్రీధర్ చారి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని,పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థు లకు వ్యాస రచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రవి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పీడీ. శివనూరి తిరుపతి పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు



ఆసిఫాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)

జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే మాట్లాడుతూ... రాబోయే 3 నెలల కాలంలో రీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జిల్లాలో భారీ వర్షాలు కురిసినందున రీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రులలో ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు సందర్శించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రులలో జ్వర వార్డులలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది, మందుల వివరాలు, ల్యాబ్ లలో చేస్తున్న వైద్య పరీక్షలు, వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, పారిశుధ్య నిర్వహణ, ఇప్పటి వరకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి నమోదైన కేసులవివరాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు.




# నకిలీ బాబాలను నమ్మవద్దు

- ఆదిలాబాద్‌లో నకిలీ ఆయుర్వేదిక్ వైద్యం..
- అంతరాష్ట్ర ముఠా అరెస్ట్
- ముఠా మోసపు గుట్టురట్టు చేసిన పోలీసులు
- పరారీలో ఏ1 ప్రధాన నిందితుడు
- వాహనాలు, ఫోన్స్, మందులు, నగదు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నకిలీ ఆయుర్వేదిక్ వైద్యంతో మోసగిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలో సాయి ఆయుర్వేదిక్ మందుల దుకాణం పేరుతో ముఠా నిర్వహిస్తున్న అక్రమాలపై పోలీసులు గుట్టురట్టు చేశారు. ఆయుర్వేద వైద్యం పేరుతో అనారోగ్యం నయమవుతుందని నమ్మబలికి బాధితుల వద్ద నకిలీ ఆయుర్వేదం మందులు అందజేసి డబ్బులు లూటీ చేశారు. ఈ కేసులో 9 మందిపై కేసులు నమోదు చేసి 8 మంది అరెస్టు చేశారు. ప్రధాన నిందితునికి పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. వీరి దగ్గర నుండి ఆరు ద్విచక్ర వాహనాలు, 15 మొబైల్ ఫోన్స్, సిమ్ కార్డులు, నకిలీ ఆయుర్వేదిక్ మందులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే పదివేల నగదు స్వాధీనం చేసుకోని, బ్యాంకులో 23 వేల నగదు సీజ్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. ఆదిలాబాద్ పట్టణంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ వద్ద, పలు సూపర్ మార్కెట్ల వద్ద అనారోగ్యంతో ఉన్న బాధితులను అందులో ముఖ్యంగా చిన్నపిల్లలను మహిళలను, వృద్ధులను ముఠా సభ్యులు గ్రహించి వారిని సంప్రదించి తమ కుటుంబ సభ్యులకు సైతం ఇదేవిధంగా సమస్య ఉండేదని దానికి ఒక ఆయుర్వేద బాబా ద్వారా తమ సమస్యలకు అనారోగ్య సమస్యలు నయం అయి, పూర్తి అయోగ్యంగా పరిష్కారం లభించిందని తెలిపినట్లు పేర్కొన్నారు. వారి వద్ద నుండి మొబైల్ నెంబర్లను సేకరించి కీలక ప్రధాన సూత్రధారి అయిన ఏ1 కుమార్ (బాబా) కు అందజేశరన్నారు. ముఠాలో కీలక సభ్యుడైన కుమార్ (బాబా) వారికి ఫోన్ ద్వారా సంప్రదించి తాను ఒక ఆయుర్వేద వైద్యుడునని వివరాలను, సమస్యలను తెలుసుకుని ఈ సమస్యలకు పరిష్కారం ఉందని నమ్మబలికి, తన కుమారులను పంపిస్తానని చెప్పి ఆదిలాబాద్‌లో ఉన్న తన ముఠా సభ్యులను వారి ఇంటికి పంపి ఇంట్లో ఉన్న వస్తువులతో ఒక మిశ్రమాన్ని తయారుచేసి ఈ మిశ్రమానికి మావల పోలీస్ స్టేషన్ పరిధిలో బాబాకు సంబంధించిన ఒక ఆయుర్వేదిక్ దుకాణంలో లభిస్తాయని నమ్మబలికరని అన్నారు. వారిని వెంట పట్టుకొని ఐదు గ్రాములు, 10 గ్రాములు సంబంధించిన నకిలీ మూలికలను, ఒక గ్రాము 5000-10000 చొప్పున బాధితులకు అమ్మి, లక్షలలో దండుకోవడం మోసం చేయడం వీరి ముఠా చేస్తున్న అక్రమ దందా అని వెల్లడించారు. వీరందరూ కర్ణాటక రాష్ట్రానికి చెందినవారుగా తెలిపారు. వీరందరూ ఇదివరకే సూర్యాపేట, ఖమ్మం, సిదిపేట జిల్లాలలో ఇలాంటి మోసాలకు పాల్పడి ఇప్పుడు ఆదిలాబాద్ జిల్లాలో మోసాలకు పాల్పడడం జరిగిందని తెలిపారు. తదుపరి ఇతర జిల్లాకు వెళ్లకుండా జిల్లా పోలీసు యంత్రాంగం అడ్డగించి వారి అక్రమాలను బట్టబయలు చేసిందని తెలిపారు. ప్రజలు ఎలాంటి బాబాలను మూఢ నమ్మకాలను నమ్మకుండా గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను సంప్రదించి సరైన వైద్య చికిత్సను తీసుకోవాలని సూచించారు. గుర్తింపు పొందిన ఆయుర్వేదిక్ వైద్యం ద్వారా చికిత్సను పొందాలని ఇలాంటి మందులను వాడటం వల్ల తమ ఆరోగ్యం మరింత చెడిపోయి అనారోగ్య బారిన పడతారని విషయాన్ని గ్రహించాలని సూచించారు. ఈ ముఠా సభ్యులపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఐదు కేసులు, టూ టౌన్‌లో ఒకటి, మావలాలో రెండు కేసులు నమోదు అయ్యాయని తెలిపారు వీరందరిపై బిఎన్ఎస్ 318 (4), 316 తో కేసు నమోదు అయిందని తెలిపారు. ఈ ముఠా సభ్యులలో 8 మందిని పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. కీలక నిందితుడి పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కీలక నిందితుడు వీరందరికీ నకిలీ పేర్లతో మొబైల్ ఫోన్లను, సిమ్ కార్డులను అందజేయడం జరుగుతుందని, తదుపరి ఈ మొబైల్ ఫోన్ లను సిమ్ములను నాశనం చేయడం జరుగుతుందని తెలిపారు. కలిసికట్టుగా ప్రజలను మోసగించి సంపాదించిన డబ్బులను వారందరూ పంచుకునేవారని తెలియజేశారు. ఈ ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకున్న వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కుమార్, ఎస్సై నాగనాథ్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బీ.సునీల్ కుమార్, కరుణాకర్ రావు, స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



## నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**మందమర్రి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నిరుపేదల సంక్షేమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందే రాంచందర్ స్పష్టం చేశారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో లబ్ధి దారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. గత బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో అర్హులైన ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాదినాల పాలనలో నిరుపేదలకు రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు.

## ఘనంగా నాగపంచమి

**బెల్లంపల్లి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

శ్రావణమాసం నాగుల పంచమి పర్వదినాన్ని భకి శ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు పుణ్య స్థానాలు ఆచరించి మంగళవారం ఉదయమే శివాలయాలకు తరలి పూజలు చేశారు. నాగదేవతకు పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని శివాలయం, శ్రీ కోదండ రామాలయం భక్తులతో సందడి నెలకొంది. మాదారం ఎస్సై సౌజన్య శివాలయంలో నాగదేవతకు పాలు పోసి పూజలు చేశారు.



# అటవీ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పులుల దినోత్సవం





**లక్షెట్టిపేట, జూలై 29 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని గుడ్ షెఫర్డ్ హై స్కూల్లో మంగళవారం అటవీశాఖ ఆధ్వర్యంలో జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పులుల యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఓ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జూలై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. గత 20 సంవత్సరాల నుండి పులులు అంతరించిపోతున్నాయని వాటిని రక్షించి వాటి యొక్క సంఖ్యా పెంచడానికి ఫారెస్ట్ అధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. పులులను రక్షించడానికి అడవుల్లో కుంటలు, సాసర్ ఫీట్స్, గ్రాస్ ల్యాండ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆరు నెలల నుండి ఆడపులి లక్షెట్టిపేట ఫారెస్ట్ రేంజ్ పరిధి అడవులలో తిరుగుతున్నట్లు దానికోసం సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వులోకి తడోబా నుంచి పులులు వస్తున్నాయని వారిని రక్షించడానికి అన్ని రకాల ఏర్పాట్లు ఫారెస్ట్ ఉన్నత అధికారులు చేస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై. శ్రీనివాస్, ప్రిన్సిపల్ సెబస్టియన్, ఎఫ్బిఓ లు అత్యే సత్తయ్య, రాజశేఖర్, రాజమణి, సుమలత, ఎనిమల్ ట్రాకర్ కలీం, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన

**కాసిపేట** : కాసిపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో మంగళవారం అటవీ శాఖ అధికారులు అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి ఫారెస్ట్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంతర్జాతీయ పులల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బెల్లంపల్లి రేంజర్ సీహెచ్ పూర్ణచందర్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. పులుల ప్రాముఖ్యత, అడవుల రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఖలీల్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు బీ. ప్రవీణ్ నాయక్, కే. గౌరీ శంకర్, శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీధర్, ఉపాధ్యాయులు గణేష్, అశోక్, రవీందర్ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే జీఎం కార్యాలయం ముట్టడిస్తాం

**మందమర్రి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని మార్కెట్ ఏరియాలో గల భగత్ సింగ్ నగర్, దీపక్ నగర్, శ్రీపతి నగర్‌లకు వెళ్ళే రోడ్డు నిర్మాణం పనులను సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రారంభించాలని లేకుంటే జిఎం కార్యాలయం ముట్టడించడంతో పాటు జిఎం కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు భగత్ సింగ్ నగర్ కాలనీ వాసులు రాయబారపు కిరణ్, వెంకన్న రసూల్ లు స్పష్టం చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. మార్కెట్ భగత్ సింగ్ నగర్ 14వ వార్డు లోని రోడ్డు ,16వ వార్డ్ దీపక్ నగర్, శ్రీపతి నగర్ లకు ముఖ్య కూడలిలాంటిదని అలాంటి భగత్ సింగ్‌నగర్‌లో ఇదివరకు వేసిన రోడ్డు పూర్తిగా పాడైపోయిందని గుంతల మయంగా మారి నడవడానికి, వాహనదారులకు తీవ్ర అసౌకర్యంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన రోడ్డు



నిర్మాణం చేపట్టాలని సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేసినా పట్టించుకోవడం లేదన్నారు. సింగరేణి ఏరియా జిఎం స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణంలో సింగరేణి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బస్తివాసులు అందరితో కలిసి జిఎం కార్యాలయం ముట్టడిస్తామన్నారు.

## పౌల్ట్రీ యజమానులతో సమావేశం

**ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా వివిధ సంక్షేమ శాఖల వసతి గృహలు, అంగన్వాడి కేంద్రాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కళశాలలకు గుడ్లు సరఫరా చేసేందుకు దరఖాస్తు చేసుకున్న టెండర్ దారుల యొక్క పౌల్ట్రీ ఫాం సంబంధిత దస్తావేజులు పరిశీలించారు. నలుగురు పౌల్ట్రీ ఫాం యజమానులు జిల్లాలో సరఫరా చేయుటకు టెండర్ దాఖలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు టెండర్‌లో అధికారులు సునీత, మిల్కా పాల్గొన్నారు.



# ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**జైనూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం ఉషేగాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ



ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, విద్యా బోధన, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఇప్పటినుండే సాధన చేసే విధంగా ఉపాధ్యాయులు కార్యచరణ ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో లాభాలు

**ముథోల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని బైంసా డివిజన్ ఉధ్యానావన అధికారి ఎస్ కే జావిద్ పాషా అన్నారు. మండలం లోని తరోడా గ్రామ రైతు వేదిక లో వ్యవసాయ ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తోందని తెలిపారు. మొక్కలకు రాయితీతో పాటు, నాలుగేళ్లకు రూ. 4200 చొప్పున ఏటా అంతర, యాజమాన్య పంటల ఖర్చులకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు 100%, బీసీలకు 90% రాయితీలు అందిస్తోందని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుతో 30 ఏళ్లు నికర ఆదాయం పొందవచ్చని, ఆసక్తి ఉన్న రైతులు ఎకరాకు 50 మొక్కలకు రూ. 1000 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కూరగాయ సాగు చేసే రైతులు విత్తన శుద్ధి పాటించాలని తద్వారా పురుగు మందుల ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలియజేశారు.



# మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలి



**ఆసిఫాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆసిఫాబాద్ రేంజ్ అధికారి గోవింద్ చంద్ సర్దార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూలూరు యాదగిరితో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటే బాధ్యత ప్రతి ఒక్కరిదన్నారు. నేడు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి చెట్లు మాత్రమే ఉపయోగపడతాయని తెలిపారు. దీనికోసం ప్రజలంతా అటవీ శాఖతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి మొక్క బతికే విధంగా చూడాలన్నారు.

# 'రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది'

## భీంపూర్‌లో లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన కలెక్టర్ రాజర్షి షా, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**భీంపూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

మంగళవారం మధ్యాహ్నం భీంపూర్ మండలం లోని రైతు వేధికలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కొరకు ప్రజలు గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న నేపథ్యం లో ఈ నెల 24 నుండి ఆడిషన్స్, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నదని ఆగస్టు వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. బోథ్ శాసన సభ్యులు మాట్లాడుతూ అర్హులైన ఆడిషన్స్ కొత్త రేషన్ కార్డులు వివిధ గ్రామాల 200 మంది లబ్ధి




దారులకు రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులు ఉంటేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయనే అపోహ ఉండకూడదని అన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కేజీబీవీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో స్రవంతి, వాజిత్ ఆలీ, నలందా ప్రియ, తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కావడి యాత్ర

**కాగజ్‌నగర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

కాగజ్ నగర్ పట్టణంలో మంగళవారం కావడి యాత్రను వైభవంగా నిర్వహించారు. బద్రీనాథ్, కేదారినాథ్ పుణ్యక్షేత్రాల నదుల నుంచి తీసుకువచ్చిన జలాలతో భక్తులు కావడియాత్ర చేపట్టారు. హనుమాన్ మందిర్ నుంచి భక్తులు కావడి ద్వారా శివాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయంలో జలాలతో శివుడికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యాత్రలో ఎమ్మెల్యే హరీష్ బాబు, భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**కాగజ్‌నగర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాగజ్ నగర్ అటవీ డివిజన్ ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఏకలవ్య మోడల్ స్కూల్లో అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు. అడవుల ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# నిర్మల్‌లో చిరుత కలకలం

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగల్ పేట నుండి విశ్వనాథ్ పేటకు వెళ్లే ప్రధాన రహదారికు ఆనుకొని ఉన్న గుట్టలపై చిరుత కనిపించినట్లు నిర్మల్ లో పుకార్లు షికార్లు కొడుతున్నాయి. నిర్మల్ గుట్టలపై చిరుత ఉన్నట్లు అటుగా వెళుతున్నట్లు వీడియో నిర్మల్‌లో వైరల్ అవుతుంది. దీంతో పరిసరాలలో ఉన్న వారంతా భీతిల్లిపోతున్నారు. అటవీశాఖ అధికారులు మాత్రం ఇప్పటి వరకు అధికారిక హెచ్చరిక ప్రకటన జారీ చేయలేదు.

# మహిళల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

పట్టణంలో నేరాల అదుపులకు పటిష్టమైన చర్యలు చేపడుతూ గస్తీ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని ఉమెన్ పోలీస్ స్టేషన్ మరియు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చి బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా త్వరితగతిన సిబ్బందిని కేటాయించి బాధితులకు తగ న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల వారి ఫిర్యాదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మహిళా






ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా సున్నితమైన అంశాలను జాగ్రత్తగా వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. మహిళల పట్ల ప్రత్యేకంగా మహిళా పోలీస్ స్టేషన్ ఉన్నందున ఎలాంటి భార్యాభర్తల సమస్యలు ఉన్న వారిని పరిష్కరించే దిశగా బాధితులకు న్యాయం చేసే దిశగా తగు చర్యలను చేపట్టాలన్నారు. త్వరలో రానున్న ఎన్నికలకు ప్రతి ఒక్కరు పూర్తి సంసిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి వార్డుకు పోలీసు అధికారిని కేటాయించి విపియో విధానాన్ని అమలు చేయాలన్నారు. ముఖ్యంగా పట్టణంలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా గస్తీ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్లో ఉన్న బ్లూ కోర్ట్, డయల్ హండ్రెడ్, స్టేషన్ రైటర్స్, సెక్షన్ ఇంచార్జ్, ఫైవ్ ఎస్, పెట్రో కార్, రిసెప్షన్ లాంటి వర్టికల్స్ను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సరైన సమయంలో దర్యాప్తు చేసి కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసినప్పుడు బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఆదిలాబాద్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అధునాతన సాంకేతిక విద్య

**మంచిర్యాల, జూలై 29 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు అడ్వాన్స్ టెక్నాలజీ హబ్ లుగా మారి అత్యాధునిక మౌలిక వసతులతో అధునాతన సాంకేతిక విద్య అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ వై. రమేష్, ఇతర అధికారులతో కలిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నైపుణ్యతతో కూడిన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ స్థాయి ల్యాబ్ లు, టాటా టెక్నాలజీ సహకారం, ప్రముఖ ఇండస్ట్రీలో భాగస్వామ్యంతో యువత భవిష్యత్తును తీర్చిదిద్దే విధంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. నిష్ణాతులైన ట్రైనర్ల పర్యవేక్షణలో ఇండస్ట్రీ 4.0 మిషనరీ పై రియల్ టైం ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో 11 వేల 132 సీట్లు అందుబాటులో ఉన్నాయని, వచ్చే విద్యా సంవత్సరంలో మరో 46 సెంటర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని, యువత భవిష్యత్తు కోసం 5 వేలకోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా 111 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీరాంపూర్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ టి. సుజాత, శిక్షణ అధికారులు దత్తాత్రి, శ్రీధర్, మనోహర్, సీనియర్ సహాయకులు రామస్వామి, ఎటిఓ. సంధ్య పాల్గొన్నారు.





## బావిలో పడ్డ శునకాన్ని రక్షించిన విపత్తుల శాఖ

**కాసిపేట, జూలై 29 (ప్రభాత సమాచారం)**
కాసిపేట మండలంలో బావిలో పడ్డ శునకాన్ని అధికారులు రక్షించారు. ఐదురోజుల క్రితం మండలం లోని కాసిపేట 2 ఇంక్లైన్ గనికి వెళ్లేదారిలో ఉన్న పాడుబడ్డ బావిలో శునకం ప్రమాదవశాత్తు అందులో పడింది. స్థానిక యువకులు బావిలో పడ్డ కుక్కకు నిరసంగా ఉండడంతో ఆహారాన్ని అందించారు. వెంటనే బెల్లంపల్లి విపత్తు, అగ్నిమాపక సేవల శాఖలకు సమాచారం అందించారు. దీంతో ఫైరింజన్‌తో వచ్చిన అధికారులు, సిబ్బంది స్థానిక యువకులతో కలిసి వలల సహాయంతో శునకాన్ని బావిలో నుంచి బయటకు తీసి కాపాడారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారులు ఎస్ఎఫ్ వో ఆర్ సత్యనారాయణ, లీడింగ్ ఫైర్ మ్యాన్ బి రవికుమార్, డీవోపీ ప్రభాకర్, ఫైర్ మ్యాన్ వేణుగోపాల్, స్థానిక యువకులు జనగాం శ్రీనివాస్, న్యాయవాది మాసు సుధాకర్, దుర్గం గణేష్, సంజయ్, రామటెంకి అజయ్‌ను స్థానికులు అభినందించారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**కాగజ్‌నగర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాగజ్ నగర్ అటవీ డివిజన్ ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఏకలవ్య మోడల్ స్కూల్లో అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు. అడవుల ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బెజ్జూర్‌లో నాగుల పంచమి



**బెజ్జూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో భక్తి శ్రద్ధలతో నాగుల పంచమిని ప్రజలు జరుపుకున్నారు. తెల్లవారుజామునే ఆలయాలకు, నాగదేవత విగ్రహాల వద్దకు చేరుకొని పాలాభిషేకం నిర్వహించి, నైవేద్యాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. శివాలయంలో భక్తులు అర్చకులు గురుదత్ ఆధ్వర్యంలో అభిషేకం, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నిర్మల్‌లో జాతీయ పులుల దినోత్సవం

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
ప్రపంచ పులుల దినోత్సవం పురస్కరించుకుని నిర్మల్ జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు రకాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ముందుగా అటవీశాఖ కార్యాలయం నుండి పురవీధుల గుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు.



## రాష్ట్రస్థాయి అథ్లెట్ పోటీలకు రాథోడ్ అర్జున్ ఎంపిక



**నార్నూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
విద్యతోపాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాథోడ్ బలిరామ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా తాడిహత్నూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి రాథోడ్ అర్జున్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం అతడిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో రాథోడ్ అర్జున్ రన్నింగ్ లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీడీ రాథోడ్ రవీందర్, ఉపాధ్యాయులు కవనకోకిల బంకట్ లాల్, సంజీవ్ జాదవ్, కాంబ్లే మిళింద్ తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణులు జాగ్రత్తగా ఉండాలి

**బజార్‌హత్నూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గిర్నూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కుర్సెంగే భీంరావ్ మాట్లాడుతూ వాన కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులైన మలేరియా, టైఫాయిడ్, డయేరియా పట్ల జాగ్రత్తగాఉండాలని, పరిసరాల శుభ్రత, వ్యక్తి గత శుభ్రతలు పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని వ్యాధులు, వాటిలక్షణాలు, తీసుకోవల్సిన శ్రద్ధ, జాగ్రత్తలను రోగులకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరం కు వచ్చిన రోగులకు బీపీ, షుగర్, జ్వరం, పరీక్షలు చేసి తగు మందులు, మాత్రలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కళ్యాణి, హెల్త్ అసిస్టెంట్ శంకర్, ఆరోగ్య కార్యకర్తలు అనిత, ఆశా కార్యకర్త ద్రౌపాత, మణి, సునీత తదితరులు పాల్గొన్నారు.





## నాగోబాను దర్శించుకున్న ఎస్పీ

**ఇంద్రవెల్లి, జూలై 29 (ప్రభాత సమాచారం)**
నాగుల పంచమి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని సుప్రసిద్ధ ఆదివాసి దైవ క్షేత్రం నాగోబా ఆలయాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సందర్శించారు. పర్వదినం పురస్కరించుకొని భక్తుల రాక ఎక్కువగా ఉన్న గడ్డన జిల్లా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. మొదటగా ఆలయ ధర్మకర్తలు కమిటీ సభ్యులు ఆదివాసి పద్ధతిలో జిల్లా ఎస్పీకి ఆహ్వానం పలికారు. తదుపరి జిల్లా ఎస్పీ మరియు ఉట్నూర్ ఎఎస్పీ నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ ఈ కార్యక్రమాల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీకి మరియు ఉట్నూర్ ఏఎస్పీకి శాలువాతో సత్కరించడం జరిగింది. తదుపరి బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులతో జిల్లా ఎస్పీ జాతర నందు తిరిగి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. బందోబస్తు ప్రజలు పూర్తిగా భక్తులు వెళ్ళిపోయేంతవరకు ఉంటుందని ఎలాంటి సహాయంకైనా డయల్ 100 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ ఐపిఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రభాకర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, ఎస్ఐ మనోహర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను కాపాడడంలో సీఐ కుమారస్వామి సేవలు అభినందనీయం



**తాండూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
తాండూరు సిఐగా పనిచేసి కాగజ్‌నగర్‌కు బదిలీపై వెళ్తున్న సీఐ కుమారస్వామి సేవలు అభినందనీయమని తాండూరు మండల అధికారులు, నాయకులు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం సందర్భంగా సీఐ కుమారస్వామికి వీడ్కోలు, నూతనంగా తాండూర్ సిఐగా బదిలీపై వచ్చిన దేవయ్యకు సన్మానం నిర్వహించారు. అనంతరం నాయకులు, అధికారులు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలితో విధులు నిర్వహించిన కుమారస్వామి సేవలు చిరస్మరణీయమన్నారు. యువతను చైతన్య పరిచేలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడమే కాక నిత్యం గిరిజనులకు అండ దండలు అందించి వారి సమస్యలు పరిష్కరించడంలో కుమారస్వామి ముందున్నారని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఆవో మల్లేశం, మాదారం ఎస్సై సౌజన్య, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజి మహేందర్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, మాజీ జడ్పీటీసీ సాలిగామ బానయ్య, సీనియర్ నాయకులు దత్తు దొర, ఎలక రామచందర్, పెరిక రాజన్న, పులగం తిరుపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాక్ ఆధ్వర్యంలో సినిమా టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ కోర్సులు

**ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువతీ యువకులు తెలంగాణ ప్రభుత్వం నేషనల్ అకాడమీ కన్ స్ట్రక్షన్ సినిమా టెక్నాలజీ అండ్ సాఫ్ట్ వేర్ కోర్స్ కు సంబంధించి నోటిఫికేషన్ విడదల చేసిందని న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగేంద్రం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిలో భాగంగా సినిమాటోగ్రఫీ మాస్టారి, వీడియో ఎడిటింగ్ డిజిటల్ డిజైన్ అండ్ సోషల్ మీడియా మేనేజ్మెంట్, శిక్షణ, మొదలగు కోర్సులకు నోటిఫికేషన్ ఇచ్చిందని పేర్కొన్నారు. 3 నెలల కోర్సుకు సంబంధించిన మూడు విడతలుగా రూ.35 వేలుగా ఫీజు నిర్ణయించిందని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి అవకాశం కల్పిస్తూ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్‌లో సభ్యత్వం కల్పించబడుతుందని, ఆసక్తిగలవారు ఆగస్ట్ 2వ తేదీలోగా న్యాక్ కార్యాలయం అదిలాబాద్ శిక్షణ సహాయకులు యం మహేష్ కుమార్ 9154548063 ని సంప్రదించాలని సూచించారు.

- రెండు నెలల క్రితం వరకు రాజభోగాలు
- అదిరిపోయే ఇల్లు.. చుట్టూ సిసి కెమెరాలు..
- నమ్మి మోసపోయిన వారు డబ్బులు అడిగేందుకు ఇంటికి వస్తే దబాయింపులు
- బంధువుల పేర ఆస్తులు మార్చి దివాలా నాటకం
- తన వద్ద ఎలాంటి స్థిరాస్తులు లేవని కోర్టులో ఇన్సాల్వెన్సీ పిటిషన్
- సర్వం కోల్పోయి లబోదిబో మంటున్న బాధితులు
- డబ్బులు ఇప్పించమని అధికారులకు వేడుకోలు
- లక్షెట్టిపేటలో మోసగాళ్ళ మాయజాలం

# శ్రీధర్.. భలే మోసగాడు



**(ప్రభాత సమాచారం ప్రత్యేక ప్రతినిధి)**

రెండు నెలల క్రితం వరకు ఆయన లక్షెట్టిపేట వ్యాపార రంగంలో సాహుకారిగా చేలామణి అయ్యాడు. తన వ్యవహార శైలితో ప్రజలను నమ్మించాడు. రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారం..లక్షెట్టిపేటలోనే స్వంత ఇల్లు నిర్మించుకొన్నాడు.. అదిరిపోయే ఇల్లు, ఇంటి చుట్టూ సిసి కెమెరాలు, ఇంటి పైన స్విమ్మింగ్ పూల్.. ప్రజల సొమ్ముతో రాజభోగాలు అనుభవించాడు. రైతులకు ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించేందుకు మనసొప్పని మహా మోసగాడు అక్కెనపల్లి శ్రీధర్ తన నిజస్వరూపాన్ని బయట పెట్టాడు. తమ డబ్బులు ఇవ్వమని రైతులు ఆయన ఇంటికి వెళ్తే దబాయింపులకు పాల్పడ్డాడు. పారిపోదామనే ప్లాన్ వేశాడు. తన ఆస్తులను బంధువుల పేర మార్చాడు. దివాలా తీశానని నాటకం ఆడాడు. ఉన్న ఊరు, వ్యాపారం విడిచి ఫరారయ్యాడు. బాధితులు తనను వెంటాడుతారని గ్రహించిన మోసగాడు తాను దివాలా తీశానని తన వద్ద ఎలాంటి స్థిరాస్థులు లేవని కోర్టులో ఇన్సాల్వెన్సీ పిటిషన్ దాఖలు చేసి చేతులెత్తేశాడు. నమ్మిన వారిని నిలువెల్లా ముంచేసాడు. రైతులే కాకుండా అధిక వడ్డీ వస్తుందన్న ఆశతో పెద్ద మొత్తంలో డబ్బులు వడ్డీకి ఇచ్చిన వ్యాపారులకు కూడ కుచ్చుటోపీ పెట్టాడు శ్రీధర్. కొట్లాది రూపాయలు అప్పులు చేసి ఉడాయించిన శ్రీధర్ అప్పులు ఇచ్చిన 195మందికి ఐపి నోటీసులు పంపించడం తీవ్ర సంచలనం రేపింది. అప్పులు ఇచ్చిన వారికి కుచ్చు టోపీ పెట్టాలన్న ముందస్తు ఆలోచనతోనే తమ ఆస్తులను తమ బంధువుల పేర శ్రీధర్ బదలాయించి నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. మోసపోయిన బాధితులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తమకు డబ్బులు ఇప్పించాలని పోలీసులను కోరుతున్నారు. తమ వద్ద నుంచి అప్పుగా తీసుకున్న డబ్బులు శ్రీధర్ వద్ద ఉన్నాయని కానీ అవి ఇవ్వకుండా తాను అప్పులపాలైనట్లు నటిస్తున్నడని బాధితులు చెబుతున్నారు.

# స్థాయిని మరిచి మాట్లాడొద్దు : బీఆర్ఎస్ నాయకులు

**మంచిర్యాల, జూలై 29 (ప్రభాత సమాచారం)**



కాంగ్రెస్ నాయకులు స్థాయిని మరిచి మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు గురించి ఇష్టారాజ్యంగా.. అనుచితంగా మాట్లాడడం సరికాదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గాదెసత్యం, నాయకులు నరేశ్, రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ పట్టణ నాయకులు అధికారంలో ఉన్నట్లుగా మాట్లాడటం లేదని, ఇంకా ప్రతిపక్షంలోనే ఉన్నట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని, వారు బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసత్యప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రతిపక్షంలో ఉన్న నాయకులను బెదిరించే ధోరణితో మాట్లాడుతున్నారన్నారు. వారి బెదిరింపులకు ఎవరూ భయపడేవారు లేరని స్పష్టం చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని గ్రహించాలని, ప్రతిపక్షాలు విమర్శిస్తే స్వీకరించి, మరింత మెరుగ్గా పనిచేసి చూపించాలని అన్నారు. అసలు పనులు చేయడం మానేసి ఇంకా విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అసహనం వ్యక్తం చేశారు. గతంలో మహిళలు దివాకర్‌రావు ఇంటిమీదకు వస్తే ఏం చేశారో చెప్పాలని కాంగ్రెస్ నాయకులు అడుగుతున్నారని, కానీ కేసులు పెట్టడం మా సంస్కృతి కాదని, అమాయకులైన మహిళలపై కేసులు పెడితే వారు ఇబ్బందులు పడుతారన్న ఉద్దేశంతోనే ఆనాడు కేసులు పెట్టలేదని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన వారి ఇండ్లలోకి వెళ్లి కొడతామని మాట్లాడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి గురించి కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు అని, ప్రతీసారి ఏమీ చేయలేదని అంటున్నారని, కానీ ఇంట్లోనుంచి కాలు బయట పెడితే మీరు నడిచే రోడ్డు వేసింది దివాకర్‌రావే అని గుర్తుంచుకోవాలన్నారు. అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేయడం కాదని, చేతనైతే కేసు పెట్టి నిరూపించాలన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, ఇచ్చిన హామీలను మరిచి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాల పునాధులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడంలేదని అన్నారు. ఒక్కసారి అయినా ప్రజాప్రతినిధిగా గెలవలేని వారు కూడా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దివాకర్‌రావు గురించి మాట్లాడటం సరికాదన్నారు. ఐబీలో తవ్విన వేల ట్రాక్టర్ల మట్టి ఎక్కడికి పోయిందో చెప్పాలని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు తోట తిరుపతి, అక్కూరి సుబ్బయ్య, ఎర్ర తిరుపతి, తాజుద్దీన్, శంకర్, పడాల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మలబద్ధకానికి చక్కటి ఆహారం

**(ప్రభాత సమాచారం)**

ఆధునిక జీవనశైలిలో చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మలబద్ధకం ఒకటి. ప్రతిరోజూ ఉదయం సాఫీగా విరేచనం కాకపోవడం రోజంతా చికాకుగా, అసౌకర్యంగా అనిపించేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, తలనొప్పి, వికారం వంటి అనేక ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధకం సమస్యకు ప్రధాన కారణం సరైన పోషకాహారం, ముఖ్యంగా ఫైబర్ (పీచుపదార్థం) తీసుకోకపోవడమేనని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయితే, ఈ సమస్యకు మన వంటగదిలోనే సులభమైన పరిష్కారం ఉంది. ఫైబర్ అధికంగా ఉండే కొన్ని రకాల కూరగాయలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. అలాంటి ఐదు ముఖ్యమైన కూరగాయల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



### 1. పాలకూర



పాలకూరలో ఆరోగ్య ప్రయోజనాలు అపారం. ఇందులో కరగని ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలానికి బరువును జోడించి, ప్రేగుల ద్వారా వేగంగా కదిలేలా సహాయపడుతుంది. అంతేకాకుండా, పాలకూరలో ఉండే మెగ్నీషియం అనే ఖనిజం జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, విరేచనాన్ని సులభతరం చేస్తుంది. పాలకూరను పచ్చిగా సలాడ్లలో, వండిన కూరగా లేదా స్మూతీలలో కలిపి తీసుకోవచ్చు.

### 2. బ్రొకోలీ

బ్రొకోలీని ఒక 'సూపర్‌ఫుడ్'గా పరిగణిస్తారు. ఇందులో పోషకాలతో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా, ఇందులో ఉండే కరగని ఫైబర్ శరీరంలోని వ్యర్థాలను వేగంగా బయటకు పంపడంలో సహాయపడుతుంది. బ్రొకోలీ తినడం వల్ల ప్రేగులలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణక్రియకు చాలా అవసరం. బ్రొకోలీని ఆవిరిపై ఉడికించి లేదా వేయించి భోజనంలో చేర్చుకోవచ్చు.

### 4. చిలగడదుంప

రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చిలగడదుంపలు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో కరిగే, కరగని ఫైబర్ రెండూ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మలాన్ని మృదువుగా చేసి, సాఫీగా బయటకు వెళ్లేలా చేస్తాయి. చిలగడదుంపలలో నీటిశాతం కూడా అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ హైడ్రేట్‌గా ఉంటుంది. విటమిన్లు ఎ, సి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని ఉడికించి, కాల్చి లేదా కూరగా వండుకుని తినవచ్చు.

### 4. క్యారెట్



సంవత్సరం పొడవునా లభించే క్యారెట్‌లో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. కరగని ఫైబర్ మలానికి బల్క్‌ను చేరిస్తే, కరిగే ఫైబర్ నీటిని పీల్చుకుని మలాన్ని మృదువుగా చేస్తుంది. దీంతో విరేచనం సులభంగా అవుతుంది. క్యారెట్లలోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడతాయి. వీటిని పచ్చిగా లేదా సూప్‌లు, సలాడ్లలో చేర్చుకోవచ్చు.

### 5. క్యాబేజీ

క్యాబేజీలో ఫైబర్, నీటిశాతం రెండూ ఎక్కువగా ఉంటాయి. ఈ రెండింటి కలయిక ప్రేగుల కదలికను మెరుగుపరచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఫైబర్ మలానికి బరువు చేరిస్తే, నీటిశాతం మలాన్ని మృదువుగా ఉంచుతుంది. క్యాబేజీలోని యాంటీఆక్సిడెంట్లు జీర్ణవ్యవస్థలో వాపును తగ్గించడానికి కూడా సహాయపడతాయి. క్యాబేజీని సలాడ్లు, సూప్‌లు లేదా కూరల రూపంలో తీసుకోవడం ద్వారా ఫైబర్ లోపాన్ని అధిగమించవచ్చు.



## జైనూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ

**జైనూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

జైనూర్ పోలీస్ స్టేషన్‌ను ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డుల నిర్వహణ, శుభ్రత, వీపీవో వ్యవస్థ బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన, మహిళల ఫిర్యాదులపై తక్షణ స్పందన, పెట్రోలింగ్ బలోపేతంపై ఆదేశాలు ఇచ్చారు. కమ్యూనిటీపోలీసింగ్‌ను ప్రోత్సహించాలని ఆదేశించారు.

## అడవులు మనుగడకు మూలస్తంభం

**తిర్యాణి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా తిర్యాణి మండలంలో గిన్నెదారి, తిర్యాని అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆశ్రమ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో మొక్కలు నాటారు. అడవీ శాఖ అధికారి సరోజ మాట్లాడుతూ పులులను రక్షించడం ద్వారా అడవులను కాపాడొచ్చని, వాటి మనుగడపై ప్రతి ఒక్కరికి బాధ్యత ఉందని తెలిపారు.

## చెస్‌లో ఆదిలాబాద్ అక్కాచెల్లెళ్ళ సత్తా

**ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన సారంగపాణి- అర్చన దంపతుల కుమార్తెలు అంబటి అద్వీత, సుకీర్తి అక్కచెల్లెళ్ళు చెస్ ఆటలో ప్రతిభ కనబరుస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు సంస్థ నిర్వహించిన ఇన్విటేషన్ చెస్ ఛాంపియన్షిప్ టోర్నీలో బెస్ట్ ఆఫ్ ఫైవ్‌లో విజేతగా నిలిచి పతకాలు సొంతం చేసుకున్నారు. అసోసియేషన్, ఎసీజీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో సత్తాచాటారు. ప్రపంచ క్రీడాకారిణులుగా పేరు తెచ్చుకోవడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## 'తుడుందెబ్బ మహాధర్నా విజయవంతం'

**ఆసిఫాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

జీవో 49 రద్దుకోసం తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాను విజయవంతం చేసిన ఆదివాసీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ ప్రజలకు, వివిధ పార్టీ నేతలకు, ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి తుడుందెబ్బ రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు కొట్నాక విజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి

**నార్నూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని ఆదిలాబాద్ జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ అన్నారు. అదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం చోర్ గావ్ గ్రామంలో కొలువుదీరిన శివుని ఆలయంలో నాగుల పంచమి వేడుకలను వైభవంగా మంగళవారం నిర్వహించారు. జిల్లా నలుమూల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. పాము పుట్టలు పాలు పోసి నైవేద్యాలు, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. రాములు మూర్తి మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని దీంతో మనసుకు ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో నాగ పంచమి



**నార్నూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నాగ పంచమి వేడుకలను మంగళవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో ప్రజలు నాగ పంచమి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పాము పుట్టలలో పాలు పోసి పేలాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామీణ పల్లెల్లో చెట్ల కొమ్మలకు ఊయల కట్టి సాంస్కృతిక పాటలు పాడుతూ సందడి చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. శివుని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## తాండూర్‌లో నాగుల పంచమి..

**తాండూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నాగుల పంచమి పండుగను ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచే పిల్లలు పెద్దలు అందరూ తలారస్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి, పుట్టలు, ఆలయాల వద్దకు వెళ్లి పుట్టలలో నాగ దేవతకు ఇష్టమైన చిమ్మిలి, చలిమిడి, అరటిపళ్లను, పాలను పోసి పూజలు నిర్వహించారు. తమ కుటుంబాల్లోని పిల్లాపాపలను సల్లంగా ఉండేలా చూడాలని మొక్కుకున్నారు. ఈ రోజు పాలు, మిరియాలు, పూలతో నాగదేవతను పూజిస్తారు. వెండి, రాగి, రాతి, చెక్క మొదలైన చేసిన నాగ పడిగెలకు భక్తులు ఆరాధిస్తుంటారు. సాక్షాత్తు పరమేశ్వరుడే 'నాగపంచమి' నాడు భక్తులు ఆచరించాల్సిన విధులను పార్వతీ దేవికి వివరించినట్లుగా స్కాందపురాణం చెబుతోంది.



# సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి

## కొత్త రేషన్ కార్డులతో ప్రభుత్వ పథకాలు మెరుగ్గా అమలవుతాయి - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**మామడ, జూలై 29 (ప్రభాత సమాచారం)**

ప్రతి సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులు తప్పనిసరిగా అవసరమని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలన్నీ మరింత మెరుగ్గా ప్రజలకు చేరుతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీ తో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ బిల్డింగ్ పై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య



**మంచిర్యాల, జూలై 29 (ప్రభాత సమాచారం)**

హాస్టల్ బిల్డింగ్‌పై నుంచి దూకి విద్యార్థిని మృతి చెందిన ఘటన మంచిర్యాలలో చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లో గల మిమ్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నా కొత్తపెల్లి సహస్ర మంగళవారం సాయంత్రం హాస్టల్ బిల్డింగ్ మూడవ అంతస్తూ నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు హాస్టల్ సిబ్బంది పట్టణం లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించారు. అత్యవసర చికిత్స మేరకు కరీంనగర్ కు తరలించి చికిత్స అందించే క్రమం లో సహస్ర మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యార్థిని మృతికి గల కారణాల పై విచారణ చేపట్టారు. బిల్డింగ్ కు ఎటువంటి రక్షణ చర్యలు లేవని, గ్రిల్స్ లేకుండా ఏర్పాటు చేసిన కిటికీలో నుంచి విద్యార్థిని దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. అట్టి బిల్డింగ్ లో హాస్టల్, కళాశాల నిర్వహణకు ఎటువంటి అనుమతులు లేవని డిఐఈవో అంజయ్య స్పష్టం చేశారు.

## తిర్యాణిని మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం




**తిర్యాణి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

తిర్యాణి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలో రూ. 3.25 కోట్ల నిధులతో మంజూరైన బాలుర వసతి గృహాన్ని సంబందించిన శిలాఫలకాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అనిల్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం మండలంలోని గురుకుల పాఠశాలను సందర్శించి అక్కడున్న సమస్యను ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాలను సందర్శించి పరిసరాలను గమనించారు. ముఖ్యంగా గురుకులంలో నీటి సమస్యతో పాటు డార్మేంటరీ, సమస్యలు ఉన్నట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు రాగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో అనేక సమ్యలు తిష్ట వేశాయని తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం రీజనల్ మేనేజర్‌తో మాటాల్డడం జరిగిందని తెలిపారు. సమస్యల పరష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో రూ. 3.25 కోటలతో బాలుర వసతి గృహాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో అంజయ్య, ఎంపీడీవో మల్లేష్, నాయకులు హరీష్‌కుమార్, రాజు, వెంకటేశం, విజయ్, చిన్నయ్య, శంకర్ పాల్గొన్నారు.

## యువకుడి బలవన్మరణం

**కుభీర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**



కుభీర్ మండలం రంజని గ్రామంలో జాదవ్ సచిన్(24) అనే గిరిజన యువకుడు పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్నాడు. కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సచిన్ గత కొంతకాలంగా ప్రతిరోజు మద్యం సేవిస్తూ ఇంట్లో వారితో గొడవ పడుతూ ఉంటున్నాడు. ఈ క్రమంలో ప్రతిరోజు తల్లి ఆయనను మందలిస్తూ తాగుడు మానే యాలని సూచిస్తోంది. అయినప్పటికీ ఆయన తన వ్యసనాన్ని కొనసాగిస్తూనే ఉన్నాడు. తాజాగా సోమవారం కూడా తాగి ఇంటికి రావడంతో తల్లి మందలించింది. దీంతో జీవితంపై విరక్తి చెందిన సచిన్ మంగళవారం తన చేనులో మద్యం సేవించి మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఇరుగుపొరుగువారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి వెళ్లిన ఎస్ఐ కృష్ణారెడ్డి వివరాలు సేకరించి పంచనామా అనంతరం శవాన్ని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి చిన్నాన్న చవాన్ శివరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## స్నేహం పేరుతో కుచ్చుటోపి

**ఇచ్చోడ, జూలై 29 (ప్రభాత సమాచారం)**

స్నేహం ముసుగులో వ్యాపారం నిమిత్తం 4.50లక్షలు నగదు తీసుకోని మోసం చేయడంతో ఇచ్చోడ మండలకేంద్రానికి చెందిన అక్కనపెల్లి శివకుమార్ ఆదివారం పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. ఇచ్చోడకు చెందిన చెన్నపవర్ అభిషేక్ అనునతను డైరీ ఫాం పెడుతున్నానని స్నేహం పేరుతో తన వద్ద మొత్తం రూ. 4.50 లక్షలు తీసుకొని, తనకు డబ్బులు ఇవ్వకుండా పారిపోయారని, నిందితుడు దాదాపు 20 మంది వద్ద ఇలాగే నమ్మించి దాదాపు రూ.32 లక్షల మోసం చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు. అతనిపై చీటింగ్ కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తున్నామని పోలీస్ ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు. ఇంకా ఎవరైనా మోసగింపబడిన వ్యక్తులు ఉన్నట్లయితే ఫిర్యాదు చేయాలన్నారు.





## డేవిడ్ వార్నర్‌కు రాజమౌళి గిఫ్ట్

క్రికెట్ అభిమానులకే కాదు.. సినీప్రియులకు ఎంతో ఇష్టమైన వ్యక్తి. మైదానంలో అడుగుపెట్టాడంటే రెచ్చిపోయే ఈ ఆసీస్ బ్యాటర్ అదేస్థాయిలో తెలుగు సినిమా పాటలకు తనదైన స్టైల్‌లో డ్యాన్స్‌వేస్తూ అలరిస్తుంటారు. 'బాహుబలి' సినిమాపై ఆయన చేసిన వీడియోలు కూడా అప్పట్లో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. ఇప్పుడీ క్రికెటర్‌కు మన దర్శకధీరుడు రాజమౌళి 'బాహుబలి' కిరీటాన్ని పంపనున్నారు.ఇండియన్ సినిమాను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది 'బాహుబలి' ఈ చిత్రం విడుదలై 10 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దీన్ని మరోసారి ప్రపంచ ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ గతంలో తాను ధరించిన బాహుబలి కాస్ట్యూమ్ లుక్స్‌ను తాజాగా మరోసారి పంచుకున్నారు. 'కిరీటం ఉన్న ఫొటో బాగుందా? లేని పిక్ నచ్చిందా?' అని క్యాప్షన్ పెట్టారు. దీనికి రాజమౌళి రిప్లై ఇచ్చారు. "హాయ్ డేవిడ్.. మీరిప్పుడు మాహిష్మతి సామ్రాజ్యానికి నిజమైన రాజులా తయారవ్వండి. నేను ఈ కిరీటాన్ని పంపుతున్నాను" అని అన్నారు. దానికోసం ఎదురుచూస్తుంటానని క్రికెటర్ చెప్పారు. 'మీరు ఆస్ట్రేలియాలో ఈ సినిమాను మరోసారి చూడండి' అని టీమ్ మరో కామెంట్ పెట్టింది. దీనికి వార్నర్ ఓకే అంటూ థంబ్ పెట్టారు.రెండు భాగాలుగా అలరించిన ఈ బ్లాక్‌బస్టర్ ఇప్పుడు ఒకే పార్ట్‌గా రానుంది. 'బాహుబలి: ది ఎపిక్ పేరుతో ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఇది విడుదల కానున్న విషయం తెలిసిందే.






## 'ఉస్తాద్ భగత్‌సింగ్' క్లైమాక్స్ పూర్తి

పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. పవన్ కల్యాణ్ - హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్‌ను నిర్మాణసంస్థ తాజాగా షేర్ చేసింది. దీని క్లైమాక్స్ పూర్తయినట్లు తెలిపింది. పవన్ కల్యాణ్ ఎంతో అంకితభావంతో దీని షూటింగ్‌లో పాల్గొన్నారంటూ ఆయనకు కృతజ్ఞతలు చెప్పింది."ఎన్నో భావోద్వేగాలతో కూడిన ఉస్తాద్ భగత్‌సింగ్ క్లైమాక్స్ పూర్తయింది. నబకాంత మాస్టర్ పర్యవేక్షణలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా క్యాబినెట్ సమావేశాలు, బాధ్యతలను నిర్వర్తిస్తూనే.. మరోవైపు 'హరి హర వీరమల్లు' ప్రచారంలో పవన్ కల్యాణ్ భాగమయ్యారు. అదే మెరుపు వేగంతో 'ఉస్తాద్ భగత్‌సింగ్' షూటింగ్‌లో కూడా పాల్గొన్నారు. ఇది ఆయన అంకితభావానికి, కష్టపడి పనిచేసే స్వభావానికి నిదర్శనం" అని నిర్మాణ సంస్థ తెలిపింది ఈ విషయాన్ని తెలుపుతూ సెట్‌లో పవన్, హరీశ్ శంకర్‌ల ఫొటోను పంచుకుంది. 'గబ్బర్ సింగ్' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో రానున్న చిత్రం కావడంతో దీనిపై సినీప్రియులు ఎన్నో అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, స్పెషల్ వీడియోలు సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. ఇక పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. త్వరలోనే దీని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## బ్లూ డ్రెస్‌లో జిగేలుమంటున్న కింగ్‌డమ్ బ్యూటీ..

మిస్టర్ బచ్చన్ ముద్దుగుమ్మ.. మరోసారి టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించేందుకు రెడీ అయిపోయింది.విజయ్ దేవరకొండ సరసన కింగ్‌డమ్ చిత్రంలో హీరోయిన్‌గా నటించింది.ఈ సినిమా జూలై 31న థియేటర్లలో సందడి చేయనుంది.ఈ నేపథ్యంలో కింగ్‌డమ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భాగ్యశ్రీ బోర్సే హాజరైంది.బ్లూ డ్రెస్‌లో యువరాణిలా మెరిసిపోతూ అభిమానులను ఆకట్టుకుంది.

## జాన్వీ నయా ట్రెండ్..

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫ్యాషన్ లుక్స్ లో దర్శనమిస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంటుంది.తాజాగా పింక్ లెహంగాలో జాన్వీ స్టన్నింగ్ ఫొటో షూట్ సోషల్ మీడియాను ఒక్క క్షణం ఫ్రీజ్ చేసింది.ఫుల్ స్టోన్ వర్క్ తో ఎంబ్రాయిడరీ చేసిన బ్లౌజ్ విత్ లెహంగా మ్యాచింగ్ డైమెండ్ జ్యూవెలరీ ధరించి అందంగా ముస్తాబైంది. ప్రిన్సెస్ స్టైల్ లెహంగా, తలపై ఘూంఘట్ చూసేవారిని మంత్రముగ్ధులను చేసింది. ఈ పిక్స్ చూసిన వారంతా జాన్వీ అందాలపై లైకులు వర్షం కురిపిస్తున్నారు.జాన్వీ తన ఇన్ స్టాగ్రామ్ లో పిక్స్ షేర్ చేసిన క్షణాల్లోనే లక్షల్లో లైక్స్, వ్యూస్ వచ్చాయి.దివగంత నటి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన జాన్వీ.. హిందీలో పలు సూపర్ హిట్ వినిమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది.హిందీతో పాటు ఇప్పుడు తెలుగులోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది బ్యూటీ! ఎన్టీఆర్ సరసన దేవర సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది.ప్రస్తుతం రామ్ చరణ్ జోడీగా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమాలో నటిస్తోంది.



# అందరికి ఉచిత విద్య అందుబాటులోకి రావాలి

## ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**కుభీర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

సమాజంలోని ప్రతి ఒక్కరికి ఉచిత విద్య అందినప్పుడే అసమానతలు తొలగిపోతాయని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. కుభీర్ మండలంలోని ధార్‌కుభీర్ లో రూ.30 లక్షలతో చేపట్టిన నూతన పాఠశాల భవనానికి స్థానిక నాయకులు, మండల అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించి ప్రభుత్వ అందించే విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను కుబీర్ రైతు వేదికలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని ఇందులో ఎలాంటి సందేహాలకు చోటు లేదన్నారు. దేశంలోని ప్రతి పేదవాడికి




ఆహార భద్రత కల్పించడం లక్ష్యంగా మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ ఘనత కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇవి ప్రతి పథకంలోను కీలకంగా మారానున్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా గూడు లేని ప్రతి ఒకరికి తనకు కేటాయించిన కోటా నుంచి ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి విజయ్ కుమార్, ఎంపీడీవో సాగర్ రెడ్డి, తహసీల్దార్ శివరాజ్, ఆత్మ, మార్కెట్ కమిటీ చైర్మన్లు సిద్ధం వార్ వివేకానంద, గోనే కళ్యాణ్, నాయకులు ఏశాల దత్తాత్రి, గోడ పూర్ దత్త హరి పటేల్, బోయిడి అభిషేక్, కందూర్ చిన్న సాయినాథ్, పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నేడు నిర్మల్‌లో రేషన్ కార్డుల పంపిణీ

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ పట్టణంలోని దివ్య గార్డెన్ ప్రాంగణంలో నేడు మధ్యాహ్నం 3:00 గంటలకు నిర్మల్ అర్బన్ మండలానికి సంబంధించి కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి రత్నాకళ్యాణి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథులుగా హాజరై, లబ్ధిదారులకు స్వయంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులందరూ ఈ కార్యక్రమానికి హాజరై, తమ రేషన్ కార్డులను స్వీకరించవలసిందిగా ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.

# 31న సీవోఈలో స్పాట్ కౌన్సిలింగ్

**బెల్లంపల్లి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ సీవోఈ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ బైపీసీ గ్రూపులో ఖాళీల భర్తీ కోసం ఈనెల 31న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అకిడి విజయ సాగర్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సీవోఈ స్పాట్ కౌన్సిలింగ్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిని ఆదేశానుసారంగా బాలుర సిఓఈ బెల్లంపల్లి ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూప్స్ లో ఖాళీగా ఉన్న సీట్ల కొరకు స్పాట్ కౌన్సిలింగ్ చేపట్టనున్నామని తెలిపారు. 9 గంటల నుండి ఒంటి గంటవరకు అప్లికేషన్ ఫామ్స్ సమర్పించ వలసి ఉంటుందని పేర్కొన్నారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు తీసుకోబడన్నారు. స్పాట్ కౌన్సిలింగ్ కి వచ్చేటప్పుడు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకురావాలని, మార్చి 2025 రెగ్యులర్గా ఉత్తీర్ణత సాధించి 70% మార్కులు పైన ఉన్న విద్యార్థులు మాత్రమే కౌన్సిలింగ్ కు హాజరు కావాలరని తెలి పారు. యంపిసి బైపిసి గ్రూపుల ఖాళీ సీట్ల వివరాలు ఎస్సీ క్యాటగిరిలో ఎంపీసీ 10,బైపిసి 20 సీట్లు కలవనీ పేర్కొన్నారు. ఎస్టీ క్యాటగిరిలో ఎంపీసీ ఒకటి, బైపీసీ రెండు బీసీ కేటగిరిలో ఎంపీసీ రెండు బైపిసి 5 ఓసి క్యాటగిరిలో ఎంపీసీ ఒకటి, బైపిసి రెండు, మై నార్టీ కేటగిరిలో ఎంపీసీ1, బైపిసి 1చొప్పున సీట్లు ఉన్నాయన్నారు.

# ఎరువుల దుకాణాల్లో స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలి

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

ఫర్టిలైజర్ దుకాణాల్లో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలన్నీ రైతులకు తెలిసేలా స్టాక్ బోర్డుల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం మామడ మండలంలో గల గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా దుకాణానికి సంబంధించిన వివరాలు కంప్యూటర్లో పరిశీలించారు. క్రయ విక్రయాలకు సంబంధించి రసీదు పుస్తకాలను తనిఖీ చేశారు. దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియా, ఎరువులు, ఇతర పురుగుల మందుల వివరాలను ఎరువుల దుకాణ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు గుర్తింపు పొందిన సంస్థలు తయారు చేసే నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులను మాత్రమే విక్రయించాలని



పేర్కొన్నారు. రైతులకు వారు వేసిన పంటను బట్టి, భూసారాన్నిబట్టి తగిన మోతాదులో అవసరమైనన్ని ఎరువులను ఇవ్వాలన్నారు. జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. ఎరువుల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలన్నీ జాగ్రత్తగా పొందుపరచాలని సూచించారు.

# హెచ్‌టి సర్వీసుల మంజూరుకు సింగిల్ విండో వ్యవస్థ

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**



వినియోగదారుల హెచ్ టి 11 KV, 33 KV ఆపై వోల్టేజి సర్వీసుల మంజూరు వేగవంతం చేయడానికి సింగిల్ విండో వ్యవస్థ ఎంతగానో దోహదపడుతుందని సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ సలియానాయక్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... హెచ్ టి 11 KV, 33 KV, ఆ పై వోల్టేజి సర్వీసుల మంజూరుకు మరింత సరళీకృతం చేయడానికి హెచ్ టి మానిటర్ సెల్ ను సర్కిల్ ఆఫీస్, కార్పొరేట్ ఆఫీస్ లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా 11 KV వోల్టేజి దరఖాస్తులను సర్కిల్ ఆఫీస్ ఏడిఈ కమర్షియల్ అధికారి మానిటర్ చేస్తారని, అలాగే 33 KV వోల్టేజి, ఆపై వోల్టేజి దరఖాస్తులను ఏ.డి.ఈ కమర్షియల్ కార్పొరేట్ ఆఫీస్ అధికారి మానిటర్ చేస్తారన్నారు. ఈ సింగిల్ విండో కొత్త విధానం వలన మొదట వినియోగదారులు TGNPDCL పోర్టల్‌లో అవసరమైన పత్రాలతో HT దరఖాస్తులు( టీజీ ఐపాస్ లో నమోదు కానటువంటివి) నమోదు చేసుకున్న తర్వాత కొత్త అప్లికేషన్ నంబర్ ఉత్పన్నమవుతుంది. అలా వచ్చిన కొత్త దరఖాస్తులు TGNPDCL యొక్క సంబంధిత సర్కిల్‌లలో డాష్ బోర్డులో కనిపిస్తుంది. ప్రతిరోజూ ADE కమర్షియల్ అధికారులు డాష్ బోర్డుని మానిటర్ చేస్తూ ఉంటారు. దరఖాస్తు నమోదు చేసుకున్న తర్వాత 11 KV, 33 KV ఆ పై వోల్టేజి దరఖాస్తులు సంబంధిత అధికారులకు ఎస్టిమేట్ల కొరకు పంపించబడుతుందని, ADE కమర్షియల్ సర్కిల్ ఆఫీస్ ఫీల్డ్ స్టాఫ్ ఫీజిబిలిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల కోసం లొకేషన్‌ను సందర్శిస్తారు. 33KV మరియు ఆ పై వోల్టేజి ఎస్టిమేట్లను కార్పొరేట్ ఆఫీస్ అధికారులు అనుమతులు ఇస్తారు. ఇక 33KV ఆ పై వోల్టేజి దరఖాస్తులు అయితే, ఆన్‌లైన్‌లో సంబంధిత హైదరాబాద్‌కి ఫీజిబిలిటీ కోసం పంపించబడుతుంది. దరఖాస్తులు పరిశీలించి ఫీజిబిలిటీ ఉంటె రెండు రోజుల్లో అప్‌లోడ్ చేయబడుతుంది. వివిధ కారణాల వల్ల సాధ్యపడకపోతే, 2 రోజులలోపు ఆ సూచనలు వినియోగదారునికి SMS రూపేణా పంపబడుతుంది. అలాగే 33 KV ఆపై వోల్టేజి దరఖాస్తులు పరిశీలించి వాటికీ కావాల్సిన మౌలిక వసతుల ఏర్పాటుకు పొందుపరచిన సమయానుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సింగిల్ విండో వ్యవస్థ వలన త్వరితగతిన సర్వీసులు మంజూరు అవుతాయని, ప్రతి సారి ఆఫీసులకు రాకుండా ట్రాక్ చేసుకునే సౌకర్యం ఉందని అన్నారు. దీనివలన అత్యంత పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారులకు దరఖాస్తుల స్థితి గతులను ఎప్పటి కప్పుడుSMS రూపేణా సమాచారం పంపబడుతుందని వివరించారు.



# నాగపంచమి వేడుకలు

**మందమర్రి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నాగ పంచమి పర్వదినాన్ని పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నాగ పంచమని పురస్కరించుకొని మంగళవారం తెల్లవారుజాము నుండి మహిళలు దేవాలయాలకు చేరుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లోని పాము పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టలో పాలు పోసి నాగ దేవతకు మొక్కులు తీర్చుకున్నారు. నాగపంచమి సందర్భంగా భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పట్టణంలోని మార్కెట్ ఏరియా శ్రీ వెంకటేశ్వర ఆలయం, యాపల్ శివకేశవ ఆలయాలతో పలు ఆలయాలు భక్తులతో కళకళలాడాయి.

# 31న అతిథి ఉపాధ్యాయుల ఇంటర్వ్యూ

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, కళాశాలలో అతిథి ఉపాధ్యాయులు అధ్యాపకుల కాంట్రాక్ట్ నియమాల కోసం ఈనెల 31న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీవో శ్రీధర్, డిసిఓ కీర్తి తెలిపారు. ఆంగ్ల మధ్యమంలో బోధించేందుకు ఇంగ్లీష్ 3, మ్యాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ జనరల్ సైన్స్ ఉన్నత పాఠశాలలో బోధించేందుకు పీజీ బీఈడీ నెట్ ఉన్నవారు ఇంటర్వ్యూ హాజరుకావాలని కోరారు. ఇంటర్మీడియట్‌లో గణితం ఫిజిక్స్ కెమిస్ట్రీ చరిత్ర బోటనీ జూలాజికల్ బోధించేందుకు అతిథి ఉపాధ్యాయులు ఖాళీలు ఉన్నాయని అర్హులైన వారు వెంటనే ఈనెల 31 నా ఎంజెపి గురుకుల పాఠశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. డెమో ఆధారంగా పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఇతర వివరాలకు ఎంజెపి గురుకుల పాఠశాలలను సంప్రదించాలన్నారు ఇంటర్వ్యూలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంజెపి గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# ఆమె కళ్లకు మరణం లేదు..!!

**బెల్లంపల్లి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలం లంబడి తండాకు చెందిన సామాజిక కార్యకర్త, పాత్రికేయుడు రంగ ప్రశాంత్ తల్లి రాజేశ్వరి క్యాన్సర్ తో మృతి చెందింది. తీరని దుఃఖ సాగరంలోనూ ప్రశాంత్ సామాజిక సేవను మర్చిపోలేదు. తన తల్లి చనిపోయినప్పటికీ మరొకరికి ఆమె కళ్ళను దానం చేసి చూపును ప్రసాదించాలనే సామాజిక సేవా దృక్పథం స్ఫూర్తిగా నిలిచింది. చాలాకాలంగా క్యాన్సర్ తో మృత్యువుతో పోరాడుతున్న తల్లి రాజేశ్వరి సోమవారం సాయంత్రం కన్ను మూసింది. తల్లి రాజేశ్వరి నేత్రాలను రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంకు, ఐ బ్యాంక్ అసోసియేషన్, ఆఫ్ ఇండియా, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారికి దానం చేశారు. రంగ ప్రశాంత్ కుటుంబ సభ్యులు రంగశంకర్, జవ్వాజి కూమార స్వామి సమక్షంలో రాజేశ్వరి కళ్ళను లయన్ కబ్ల్ కార్యదర్శి ఆదర్శ్ వర్ధన్ రాజ్, డాక్టర్ పి ప్రదీప్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా లయన్ కబ్ల్ కార్యదర్శి ఆదర్శ్ వర్ధన్ రాజ్ మాట్లాడుతు మరణించిన అనంతరం నేత్ర దానానికి అంగీకరించిన రంగ ప్రశాంత్ కుటుంబ సభ్యులకి అభినందనలు తెలిపారు. ఇంకొకరికి కంటి దానం చేసి మరణించిన వ్యక్తి ఇంకోరి కళ్ళతో చూసే అవకాశం ఉంటుందన్నారు.





## భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి

**ఆసిఫాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నాగుల పంచమి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. భక్తులు పుట్టలో నాగదేవతకు పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు. జిల్లాలోని మహిళలు తమ కుటుంబాలను నాగదేవత సంరక్షించాలని పుట్లలో పాలు పోసి పూజించారు. దేవతామూర్తుల దర్శనానికి వచ్చిన భక్తులతో ఆలయాల్లో సందడి నెలకొంది. పుట్ట మట్టిని బంగారంగా స్వీకరించి తిలకధారణ చేసుకున్నారు. పసుపు కుంకుమలు వాయినాలుగా పంచుకున్నారు.. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని నాగసుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్‌దోత్రే దంపతులు పాల్గొని అర్చకుడు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని బజారువాడి, దస్నాపూర్, హనుమాన్ మందిర్, జన్కాపూర్, సందీప్‌నగర్, చెక్‌పోస్టు కాలనీలో మహిళలు పెద్ద ఎత్తున పుట్టల వద్ద పాలు పోసి నైవేద్యాలు సమర్పించారు. కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీలో రాం మందిర్ ఆలయంలో, ఓల్టు కాలనీ హనుమాన్ ఆలయంలో నాగు పాము పుట్టల వద్ద మహిళలు ఉదయం నుంచి పాలు పోశారు. అలాగే స్థానిక శివనాగరాజు ఆలయంలో ఉదయం నుంచి పాలు పోసేందుకు మహిళలు బారులు తీరారు. రెబ్బెన మండలం ఇందిరనగర్‌లోని అమ్మవారి ఆలయంలో పుట్టలో మహిళలు పాలు పోశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దేవర వినోద్ స్వామి భక్తులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సిర్పూర్(యు) మండల కేంద్రంలో గల ప్రాచీన మహాదేవ్ ఆలయంతోపాటు హన్మన్ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామాల ఆదివాసీలు కేస్లాపూర్‌లోని నాగోబా దేవతను దర్శించడానికి తరలివెళ్లారు.సిర్పూర్(టి) నాగమ్మ చెరువు వద్ద పుట్టల వద్ద పాలు పోసి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వేంకటేశ్వ స్వామి ఆలయంలోపూజలు నిర్వహించారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మంగళవారం ఉదయాన్నే హైదర్ గూడలోని నాగేంద్ర ఆలయంలో నాగుల పంచమి పూజలో పాల్గొన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రజల శాంతి, సంక్షేమార్థం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె పుట్టలకు పాలు పోసి, మొక్కులు చెల్లించి భక్తి ప్రదర్శించారు. ఆలయ అర్చకులు ఆమెకు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేశారు. ఆ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు నాగుల పంచమి శుభాకాంక్షలు తెలిపారు.

**నిర్మల్‌లో...**
నిర్మల్ జిల్లాలో నాగుల చవితి పంచమి పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో మంగళవారం జరుపుకున్నారు. ఉదయం నుండి మహిళలు ఆయా గ్రామాల్లో గల నాగదేవత విగ్రహాలతో పాటు పుట్టల వద్ద వెళ్లి పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. భైంసా సుంకిలి చిట్యాల ఎన్టీఆర్ ట్యాంక్బండ్ దుర్గామాత ఆలయం అయ్యప్ప క్షేత్రం తదితర ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.



# కేస్లాపూర్‌లో నాగుల పంచమి వేడుకలు

**ఇంద్రవెల్లి, జూలై 29 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఆదివాసీల ఆరాధ్యదైవం నాగోబా ఆలయంలో నాగుల పంచమి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నాగుల పంచమి వేడుకల సందర్భంగా నాగోబా దర్శనం కోసం భక్తులు క్యూ లైన్లలో బారులు దిరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తో పాటు ఇతర ప్రాంతాల నుండి భారీగా భక్తులు తరలిరావడంతో నాగోబా ఆలయం కిక్కిరిసి పోయింది. రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావ్ తో పాటు మెస్రం దుర్గు గోండ్వానా రాయి సెంటర్ జిల్లా మేడి, మెస్రం మనోహర్, ఉట్నూర్ బీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్, మండలం ఎంపీవో జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మెస్రం వంశీయుల పాత ఆచార ప్రకారం జొన్నలతో తయారు చేసిన గట్టక, పప్పును ఆకులలో ప్రసాదంగా అందించారు. పరిసర ప్రాంతాల్లో దుకాణాలు, రంగుల రత్నాలు, తినుబండారాలు, చిన్న పిల్లల ఆటవస్తువులు వెలిశాయి. కేస్లాపూర్ మినీ జాతరగా తలపించింది. మెస్రం వంశీయులు నాగోబా యూత్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించగా, ఈ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. మినీ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉట్నూర్ సీఐ మడావి ప్రసాద్, ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న 100 మంది పోలీసులతో గట్టి బందోబస్తు



ఏర్పాటు చేశారు. ఈ వేడుకలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్ రావ్ తెలిపారు.

## 'బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి'

### కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని, ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి జోగురామన్న పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో రూరల్ మండలం పార్టీ నాయకుల సమీక్ష నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు ఒకటేనని మాజీ మంత్రి ఆరోపించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని పేర్కొన్నారు.



# అర్హులందరికీ రేషన్ కార్డులు



**కెరమెరి, జూలై 29 (ప్రభాత సమాచారం)**
అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డులు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. కెరమెరి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఆర్డీవో లోకేశ్వర్ రావులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులను ఎమ్మెల్సీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సుదీర్ఘ కాలం తరువాత నిరుదపేలకు రేషన్ కార్డులు అందుతున్నాయని, రేషన్ కార్డు పేదవారికి వరం లాంటిదని తెలిపారు. రేషన్ కార్డుతో రేషన్ కార్డులతో సన్న బియ్యం, ఆరోగ్య శ్రీ పథకం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇంది రమ్మ ఇళ్లతో పాటు అనేక సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతారని తెలిపారు. ప్రభుత్వం అర్హులైన పేదలకు చౌక ధరల దుకాణం ద్వారా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యంను ఉచితంగా అందిస్తుందని, ఆరోగ్య శ్రీ పథకం పరిమితి రూ.10 లక్షలకు పెంచిందని తెలిపారు. కలెక్టర్ వెంకటేష్‌దోత్రే మాట్లాడుతూ రేషన్ కార్డు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి వెంకటి, తహసీల్దార్ భూమేశ్వర్, ఎంపీడీవో అంజద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



## మీనాక్షి నటరాజను కలిసిన శ్రీహరి రావు

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
గాంధీభవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్‌ను నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మంగళవారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీస్థితిగతులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించారు

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

**నిర్మల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలు కార్యకర్తలు సిద్ధం కావాలని, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జ్ సుభాష్ యకరన్ అన్నారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని మయూరి ఇన్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంచాయతి రాజ్ చట్టం అధికారం విధులు కాంగ్రెస్ నాయకుల పాత్ర పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలకు గుర్తింపుకు ఎన్నికలు ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. మార్కెట్ కమి టీ చైర్మన్ సోమ భీమారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజావాణిని సద్వినియోగించుకోవాలి

**ముథోల్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
భైంసా డివిజన్‌లో బుధవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. భైంసా పట్టణంలోని ఏఎస్పీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఏ అవసరాలు ఉన్న పోలీస్ శాఖను సంప్రదిస్తే సత్వర న్యాయం జరిగేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# బెదిరింపుల కేసులో నిందితుడికి 14 రోజుల రిమాండ్

**ఆదిలాబాద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఎగ్జిబిషన్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన కేసు లో ప్రధాన నిందితుడు గా ఉన్న రోహిత్ షిండే ఈరోజు జిల్లా న్యాయమూర్తి ముందు లొంగి పోయాడని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ తెలియజేశారు. ఇతనిపై తాంసి, నేరడిగొండ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు అయిన విషయం తెలిసినదే. ఇతను గత సంవత్సరం జరిగిన ఎగ్జిబిషన్ యజమానిని బెదిరించిన కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న విషయాన్ని తెలిపారు. పై కేసులో ఇతనిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో 308 (2), 351 (2) బి.ఎన్.ఎస్ లతో క్రైమ్ నెంబర్ 436 లో ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో నిందితుడు గా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. పట్టణంలో ఎవరైనా బెదిరింపులకు లేదా బ్లాక్మెయిలింగ్ కు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరిస్తూ, వారి బాధితులు ఎవరైనా ఉన్నా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని, పోలీసులు ఎల్లవేళలా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తుందని బాధితులకు తక్షణ అందజేస్తుందని వివరించారు. జిల్లా న్యాయమూర్తి 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ కేటాయించగా జిల్లా జైలుకు తరలించడం జరిగిందని తెలిపారు.

# జాతీయ రహదారిపై పోలీసుల ముమ్మర తనిఖీలు



**సరిహద్దులో హై అలెర్ట్**
**మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో**
**తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో కట్టుదిట్టం**

**కోటపల్లి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులో పోలీసులు హై అలెర్ట్‌ప్రకటించారు. సోమవారం నుంచి ప్రారంభమైన మావోయిస్టు పార్టీ వారోత్సవాలు ఆగస్టు 3 వరకు కొనసాగనుండడంతో సరిహద్దు ప్రాంతాలను పోలీసులు జల్లెడ పడుతున్నారు. మండలంలోని ప్రాణహిత సరిహద్దు తీర గ్రామాలతో పాటు జాతీయ రహదారిపై, అంతర్ రాష్ట్ర వంతెన వద్ద మంగళవారం పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. రాపన్‌పల్లి సమీపంలోని అంతర్ రాష్ట్ర వంతెన వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానితుల వివరాలను సేకరించారు. ఆటోలు, కార్లు, ద్విచక్రవాహనాలు , బస్సులను సైతం తనిఖీలు చేసి ప్రయాణికుల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మావోయిస్టులు అడవుల్లో ఉండి హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ సాధించేది ఏమిలేదని, జన జీవన స్రవంతిలో కలిసి కుటుంబీకులతో కలిసి జీవితం గడపాలన్నారు. లొంగిపోయే మావోయిస్టులకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను పొందాలని ఆయన పేర్కొన్నారు.



## మీనాక్షి నటరాజన్ పాదయాత్ర వాయిదా

**ఆదిలాబద్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీ నేతలు, కార్యకర్తలను సమాయత్తం చేసేందుకు 'ప్రజల వద్దకు కాంగ్రెస్' పేరుతో తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ తలపెట్టిన పాదయాత్ర వాయిదా పడింది. ఈ నెల 31 నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు ఆరు జిల్లాల్లోని ఆరు నియోజకవర్గాల్లో పాదయాత్ర, శ్రమదానం కోసం టీపీసీసీ షెడ్యూల్ రిలీజ్ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్,రంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాల్లోని ఒక్కో నియోజకవర్గంలో 10 కి.మీ పాదయాత్రలో పాల్గొని ఆ రాత్రి అదే నియోజకవర్గంలో పల్లె నిద్ర, మరునాడు ఉదయం పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి పల్లెల్లో శ్రమదానం చేసేలా ప్లాన్ చేశారు. తర్వాత పార్టీ నేతలు, కార్యకర్తతలతో సమావేశమైన స్థానిక సమస్యలను అడిగి తెలుసుకునేలా షెడ్యూల్ రిలీజ్ అయింది. అయితే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన ఇక ఢిల్లీలోనే తేల్చుకోవాలని తీసుకొన్న నిర్ణయంతో సీఎం, మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎంపీలంతా ఆగస్టు 5,6,7 తేదీల్లో ఢిల్లీకి తరలి వెళ్లనున్నారు. పాదయాత్ర సమయంలోనే రిజర్వేషన్ల విషయంపై ఢిల్లీ పర్యటనలు ఉండటంతో పాదయాత్రను వాయిదా వేసుకున్నారు.

# 'గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించండి'

**తెలంగాణ వైద్య విధాన పరిషత్ రాష్ట్ర**
**కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్**



**ఉట్నూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

ఏజెన్సీకి ఉట్నూర్ కేంద్రంగా ఉన్న జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ సిబ్బందిని ఆదేశించారు. ఆయన మంగళవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్లా ఆస్పత్రిని సందర్శించారు. రాష్ట్ర కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ రావడంతో ఆస్పత్రి సూపరింటెండెంట్ జాదవ్ ఉపేందర్, సిబ్బంది పుష్ప గుచ్చాలను అందించి స్వాగతం పలికారు. ఆస్పత్రిలో అన్ని వార్డులను పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన విద్యా సేవలను అందించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట వైద్య ఆరోగ్య అధికారులు, ఆస్పత్రి డాక్టర్లు మహేందర్, కపిల్ ఉన్నారు.

**పెండింగ్ జీతాలు చెల్లించాలి..**

రాష్ట్ర వైద్య, విధాన కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ ఉట్నూర్ కి రావడంతో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఆయనని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రంను అందజేశారు. గత ఏప్రిల్ నెల నుంచి ఇప్పటి వరకు వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, వేతనాలు చెల్లించేలా చూడాలని ఈ సంఘ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బోనకంటి సుభాష్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో జీతాలు సరిపోవడం లేదని, జీతాలు పెంచాలని, తమకు వచ్చే జీతాలు ప్రతి నెల నెల చెల్లించేలా చూడాలని పేర్కొన్నారు.



## నాగోబాను దర్శించుకొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నాగులచవితి సందర్బంగా మంగళవారం ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ భోజ్జు పటేల్ ఆదివాసుల ఆరాధ్య దైవం నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. పాడి పంటలు బాగా పండాలని,ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ సందర్బంగా ఆలయ పాలక మండలి సభ్యులు ఎమ్మెల్యేని శాలువతో సత్కరించారు.

## ప్రపంచ రికార్డు నెలకొల్పిన సింగరేణి సీఎండీ

**జైపూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

20 వేల మొక్కలు నాటిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్ ప్రపంచ రికార్డును నెలకొల్పారు. మంగళవారం కొత్తగూడెం జీకే ఓసీ డంప్‌పై 230 మొక్కలు నాటి ఈ రికార్డు సొంతం చేసుకున్నారు.పర్యావరణ పరిరక్షణకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా విశ్వగురు వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. ఈ సందర్భంగా విశ్వగురు వరల్డ్ సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా సీఎండి బలరాం మెమెంటో ను అందుకున్నారు. గడిచిన ఆరు సంవత్సరాల్లో సింగరేణి వ్యాప్తంగా 35కు పైగా చిట్టడవులను సృష్టించారు. దేశంలో 20 వేల మొక్కలను నాటిన మొదటి సివిల్ సర్వీసెస్ అధికారిగా రికార్డు తాను మొక్కలు నాటిన ప్రదేశాలకు జియో ట్యాగింగ్ చేయించడం విశేషం. కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు, డి.సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు పాల్గొన్నారు.




## నాగుల పంచమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**గుడిహత్నూర్, జూలై 29 (ప్రభాత సమాచారం)**

నాగులపంచమి పర్వదినం సందర్బంగా మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ గుడిహత్నూర్ మండలంలోని దమన్ గూడ లో పంచమి వేడుకల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్బంగాఆలయంవద్ద షెడ్డు ను ఏర్పాటు చేయాలని భక్తులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY